మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 5-09-2025 | సంపుటి : 14 | సంచిక :90 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 5-09-2025 | Volume :14 | Issue:90 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## సోనియా గాంధీ

## ఓటరు ఐడీపై కోర్టులో సవాల్..




**నమస్తే హైదరాబాద్ :** కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీపై ఓ వివాదం వెలుగులోకి వచ్చింది. ఆమె భారతీయ పౌరసత్వం పొందక ముందే, అంటే 1980లోనే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని ఆరోపిస్తూ ఢిల్లీ కోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. 1983లో సోనియా అధికారికంగా భారత పౌరసత్వం పొందినట్లు డాక్యుమెంట్లు చెబుతున్నాయి. కానీ అంతకు ముందే ఆమె ఓటరు ఎలా అయ్యారనే సందేహంతో ఈ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌లో ఏముందంటే?

వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి సీనియర్ అడ్వకేట్ పవన్ నారంగ్ ద్వారా ఈ పిటిషన్‌ను కోర్టులో దాఖలు చేశారు. ఇందులో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందారు. కానీ 1980లో న్యూఢిల్లీలో ఓటర్ల జాబితాలో ఆమె పేరు నమోదైంది.

2 లో

# కీలక సూచనలు



**నమస్తే హైదరాబాద్ :** కామారెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు.

భవిష్యత్ ప్రణాళికలు రూపొందించాలి..

ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు.

యూరియాపై రియాక్షన్..

రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

# నిధులు విడుదల చేయాలి..

## కేంద్రానికి మంత్రుల బృందం వినతి



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డిల సమావేశం ముగిసింది. ఈ మేరకు రాష్ట్రంలో కామారెడ్డి, నిజామాబాద్ సహా ఏడు జిల్లాల్లో వచ్చిన వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక అంచన నివేదికను అమిత్ షాకు అందజేశారు. ఈ మేరకు వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందాలు పర్యటించేల వెంటనే ఆదేశాలు ఇస్తామని అమిత్ షా తెలిపినట్లు సమాచారం. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణలో పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేయాలని అమిత్ షాను మంత్రుల బృందం కోరింది.తీవ్రమైన నష్టం వాటిల్లింది..

'2025 ఆగస్టు 25%-%28 మధ్య తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వరదలు సంభవించి భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ జిల్లాల్లో మౌలిక సదుపాయాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం సాధారణం కంటే 25 శాతం అధికంగా ఉంది. ఎనిమిది జిల్లాల్లో 65 నుంచి 95 శాతం అదనపు వర్షపాతం నమోదైంది. వర్షాలు కొనసాగుతూనే ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు, పంటలు, పశువులు, మానవ ప్రాణాలు నష్టపోయాయి' అని మంత్రులు అమిత్ షాకు వివరించారు.ప్రభుత్వం సహాయ చర్యలు చేపడుతుంది..

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం వనరులను సమీకరించి సహాయ చర్యలు చేపడుతుందని మంత్రులు పేర్కొన్నారు. 7 ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, సుమారు 100 మంది సైనిక సిబ్బంది సహాయ కార్యకలాపాలలో పాల్గొంటున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణతో ప్రాణనష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించామని మంత్రులు స్పష్టం చేశారు. అయితే, కురిసిన వర్షాల తీవ్రతతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, కల్వర్టులు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ జీవన విధానానికి అంతరాయం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా పరిగణించాలని కేంద్ర హోం మంత్రిని కోరారు.

అదేవిధంగా.. వరద ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి నష్టాలను అంచనా వేయాలని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బృందాన్ని తెలంగాణకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రంలో 22 మరణాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పశువుల మరణాలు, గృహ నష్టాలు, పంట నష్టాల గణన కొనసాగుతోందని మంత్రుల బృందం వివరించింది.

మొత్తం ప్రాథమిక అంచనాలు: రూ.5018.72 కోట్లు

ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే అని మంత్రులు పేర్కొన్నారు. వరదలు నష్టంపై పూర్తి గణన పూర్తయితే నష్టం

2 లో

# కేసీఆర్‌తో కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 4 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గత నాలుగు రోజులుగా ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే ఉన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కేటీఆర్ సుదీర్ఘ మంతనాలు జరుపుతున్నారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ, కవిత ఎపిసోడ్‌పై



ఇద్దరు నేతలు సమాలోచనలు చేస్తున్నారు. కవిత ఆరోపణలపై ఇప్పటివరకూ కేసీఆర్, కేటీఆర్ స్పందించలేదు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులపై కవిత ఆరోపణలకు ఒకరిద్దరు బీఆర్ఎస్ సీనియర్లు కౌంటర్ ఇచ్చారు. మరోవైపు యూకే పర్యటనలో హరీష్‌రావు ఉన్నారు. యూకే పర్యటన ముగించుకొని ఎల్లుండి(శనివారం) ఆయన హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఇంకోవైపు బంజారాహిల్స్ నివాసంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఉన్నారు. తన కుమారుడు పుట్టినరోజు రేపు(శుక్రవారం) ఉండటంతో ఇవాళ(గురువారం), రేపు(శుక్రవారం) తన కుటుంబంతోనే ఉండాలని కవిత నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# ఆ పంచాయితీల్లోకి మేము వెళ్లం

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 4 కేసీఆర్ కుటుంబ, అవినీతి పంచాయితీల్లోకి తాము వెళ్లబోమని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు చెప్పారు. మోకిలా ప్రాజెక్టు తప్ప కవిత కొత్తగా చెప్పిన విషయం ఏమీ లేదని అన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కవిత చాలా చిన్న విషయాలు మాత్రమే చెప్పారని, ఇంకా ఎన్నోజీవోల గురించి ఆమె చెప్పాల్సి ఉందన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, కుటుంబ పాలన పట్ల వ్యతిరేకత వల్లే ప్రజలు దుబ్బాక ఉప ఎన్నికల్లో తనను గెలిపించారని అన్నారు.



గత ఏడాది మార్చి 22న రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించడం ద్వారా తనను మెదక్‌లో ఓడించడానికి కుట్ర చేస్తున్నారని తాను అప్పట్లో చెప్పినట్లు వెల్లడించారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రెడ్డిల అవినీతిపైన ముఖ్యమంత్రి, ఏసీబీ స్పందించాలని, వారు చేసిన పాపపు పనులపై విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే.



**నమస్తే హైదరాబాద్ :** చెన్నై: తమిళనాడు బీజేపీలో అంతర్గత కలహాలకు చెక్ పెట్టి కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాష్ట్ర బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితులను వివరించేందుకు అమిత్‌షా(%ూఎత్ ాష్మ%)తో రాష్ట్ర బీజేపీ నేతలు న్యూఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిలో ఉన్న మిత్రపక్షాల సహకారంతో మరికొన్ని పార్టీలను కలుపుకుని కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఏర్పాట్లు ముమ్మరం చేయగా, అమిత్‌షా కూడా ఇప్పటికే రెండు సార్లు రాష్ట్రానికివచ్చి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, కూటమిలోని మిత్రపక్షాల నేతలతో

2 లో

# భారత్‌కు మరోసారి ట్రంప్ నుంచి వార్నింగ్..! ఈ సారి ఏమన్నాడంటే..?



2 లో

# సోనియా గాంధీ ఓటరు ఐడీపై కోర్టులో సవాల్..

1982లో ఆ పేరు జాబితా నుంచి తొలగించబడింది. 1983లో మళ్లీ ఆమె పేరు జాబితాలో చేరింది. దీనిపై పిటిషనర్ అనుమానం వ్యక్తం చేస్తూ, ఆమెకు అప్పట్లో ఏ డాక్యుమెంట్లు ఉన్నాయని, ఆ సమయానికి పౌరసత్వం లేని స్థితిలో ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

న్యాయవాది వాదనలు

సీనియర్ అడ్వకేట్ పవన్ నారంగ్ కోర్టులో మాట్లాడుతూ ఇది సరైన ప్రక్రియ కాదని, ఇందులో ఏదో తేడా ఉందన్నారు. ఓటరుగా నమోదు కావడానికి భారత పౌరసత్వం తప్పనిసరి. ఆ సమయానికి ఆమె పౌరురాలు కాకపోయినా, ఆమె పేరు ఎలా జాబితాలోకి వచ్చిందని ప్రశ్నించారు. ఇందులో వేరే వ్యక్తులు ప్రమేయం ఉండొచ్చని, ఎలక్షన్ కమిషన్ అధికారులపై కూడా అనుమానం ఉందన్నారు. ఇది ఓ పబ్లిక్ అథారిటీని మోసం చేసే ప్రయత్నంగా పరిగణించి దర్యాప్తు జరిపించాలని కోరారు.

కోర్టు నిర్ణయం ఏంటి?

ఈ అంశాన్ని విచారించిన ఢిల్లీ కోర్టు, తదుపరి విచారణను సెప్టెంబర్ 10కి వాయిదా వేసింది. ఆ రోజున తదుపరి విచారణ జరగనుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే గతంలో ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు పార్టీ వాటిని కొట్టి పారేసింది.

# నిధులు విడుదల చేయాలి.. కేంద్రానికి మంత్రుల బృందం వినతి

మరింత పెరిగే అవకాశం మంత్రులు తెలిపారు. గత ఏడాది ఖమ్మం, పరిసర జిల్లాల్లో భారీ వర్షాల కారణంగా రూ.11,713 కోట్ల సహాయం కోరినా.. ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని వారు గుర్తు చేశారు. కేవలం సాధారణ నిధులే విడుదలయ్యాయని, దాంతో పునర్నిర్మాణంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అందువల్ల గతంలో కోరిన రూ.11,713 కోట్లతో పాటు తాజా అంచనా రూ.5,018 కోట్లు, మొత్తం రూ.16,732 కోట్లను కేంద్రం తక్షణమే విడుదల చేయాలని అమిత్ షాకు వినతి పత్రం అందజేసినట్లు స్పష్టం చేశారు.

ఈ విజ్ఞప్తికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందాన్ని తెలంగాణకు పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని మంత్రులు తెలిపారు. ఈ సమావేశంలో విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(రెవెన్యూ) అర్వింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డా.గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే.

సమావేశమై కూటమి ఖరారుచేసి వెళ్లారు. అమిత్‌షా ఇచ్చి ప్రోత్సాహంతో రాష్ట్ర బీజేపీ అన్ని జిల్లాల్లో బూత్ కమిటీలను పటిష్ఠం చేసేలా తిరునల్వేలిలో తొలి మహానాడును విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు అన్నాడీఎంకే-బీజేపీ కూటమి విజయం కోసం మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటన దాదాపు 50 శాతానికి పైగా పూర్తయ్యింది. ఈ కూటమిని ఎలాగైనా చీల్చేందుకు ఇండియా కూటమిలోని రాష్ట్రనేతలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల్లో ఓటు చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన పోరాటాలకు అధికార డీఎంకే మద్దతు తెలియజేయడంతో పాటు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా బిహార్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీని వలన రాష్ట్రంలో బీజేపీ కూటమికి వ్యతిరేకంగా చేపడుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం ఎలా? కూటమిని మెజారిటీ సీట్లలో గెలిపించేందుకు వ్యవహరించాల్సిన తీరు, ఓటర్లను ఆకట్టుకునేలా సాగించాల్సిన ప్రచార యుక్తి, బూత్ కమిటీల పనితీరు.. తదితర అంశాలపై రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్‌షా మెళుకువలు నేర్పినట్లు సమాచారం.

బీజేపీ నేతల్లో ఏర్పడిన అభిప్రాయభేదాలను పక్కనబెట్టి పార్టీ ఓటు బ్యాంకు పెంచే దిశగా కృషిచేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచనలిచ్చినట్లు తెలిసింది. అమిత్‌షా ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్, సీనియర్ నాయకులు హెచ్.రాజా, కేశవ వినాయగం, బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అరవింద్‌మేనన్, కో-ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరు కాగా, అన్నామలై ఈ సమావేశంలో పాల్గొనలేదని బీజేపీ వర్గాలు తెలిపాయి.

# భారత్‌కు మరోసారి ట్రంప్ నుంచి వార్నింగ్..! ఈ సారి ఏమన్నాడంటే..?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశాన్ని చైనా తర్వాత అతిపెద్ద రష్యన్ చమురు కొనుగోలుదారుగా అభివర్ణించారు. రష్యా నుంచి ఇంధన దిగుమతులను కొనసాగిస్తే ఇండియా మరిన్ని జరిమానాలను ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించే దేశాలపై అమెరికా ఇంకా ఫేజ్-2, ఫేజ్-3 సుంకాలను విధించలేదని ట్రంప్ హెచ్చరించారు. భారతదేశంపై ద్వితీయ ఆంక్షలు రష్యాపై ప్రత్యక్ష చర్య అని కూడా ఆయన అన్నారు. ఈ ఏడాది జనవరిలో ఓవల్ ఆఫీస్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రష్యాపై ఎందుకు ఎటువంటి చర్య తీసుకోలేదని అడిగినప్పుడు ట్రంప్ ఈ విధంగా స్పందించారు. అమెరికా నవంబర్ వరకు చైనాపై అదనపు సుంకాలను తాత్కాలికంగా నిలిపివేసినప్పటికీ, భారతదేశంపై భారీ సుంకాలు విధించింది. ఈ నెల ప్రారంభంలో 25 శాతం సుంకం విధించి, ఆగస్టు 27 నుండి అదనంగా 25 శాతం రెండో దశ ఆంక్షలు అమలులోకి వచ్చాయి, దీనితో భారతీయ వస్తువులపై సుంకాలు మొత్తం 50 శాతానికి చేరుకున్నాయి. ప్రధాన కొనుగోలుదారుల ద్వారా రష్యా చమురు ఎగుమతులను లక్ష్యంగా చేసుకున్నందున, ఈ చర్యలు రష్యాపై ప్రత్యక్ష చర్యకు సమానమని ట్రంప్ పేర్కొన్నారు. చైనా తర్వాత అతిపెద్ద కొనుగోలుదారు అయిన భారత్‌పై రెండో దశ ఆంక్షలు విధించడం దాదాపు సమానంగా ఉంటుందని మీరు చెబుతారా? ఎటువంటి చర్య తీసుకోలేదని మీరు చెబుతారా? దాని వల్ల రష్యాకు వందల బిలియన్ డాలర్లు ఖర్చయ్యాయి, మీరు దానిని చర్య తీసుకోలేదు అంటారా? నేను ఇంకా ఫేజ్-2 లేదా ఫేజ్-3 అమలు చేయలేదు అని ట్రంప్ వైట్ హౌస్‌లో పోలిష్ అధ్యక్షుడితో సంయుక్త విలేకరుల సమావేశంలో విలేకరులతో అన్నారు.

# 41,000 రూపాయల కు లడ్డు వేలం పాటలో దక్కించుకున్న కొడిదేల ఎల్లయ్య

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కొత్త కాలనీ వడ్డెర సంఘం కమిటీ హాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించారు. గురువారం గణేష్ లడ్డు వేలంపాట లో కొడిదేల ఎల్లయ్య కుటుంబ సభ్యులు 41,000 రూపాయల కు లడ్డు వేలంపాట ద్వారా దక్కించుకున్నారు. వడ్డెర సంఘం గ్రామ ప్రజలు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ప్రతి రోజు ఉదయం నుండి గణనాధునికి దీప దూప నైవేద్యాలు సమర్పిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు . ఇక్కడ మహిళలందరూ ఎంతో సంతోషలతో సాయంత్రం పూట డాన్సులు వేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటున్నమన్నారు. లడ్డు వేలం పాట ఇంత పెద్ద ఎత్తున పోయినందుకు చాలా సంతోషకరమన్నారు. లడ్డు వేలం పాటలో దక్కించుకున్న కొడదల ఎల్లయ్య కుటుంబానికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా



కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం కొత్త కాలనీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కె పి హెచ్ బి డివిజన్లోని గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ విగ్నేశ్వరుడి



ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్,కె పి హెచ్ బి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం బిజెపి ఆఫీస్ వద్ద కూకట్ పల్లి వినాయక భక్త బృందం కమిటీ సభ్యులు చైర్మన్ నాయినేని సూర్యప్రకాష్ రావు,అధ్యక్షులు రంగారావు,కోశాధికారి అర్చనపల్లి సూర్యరావు,కన్వీనర్ చౌదరి సూర్య రావు,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,జనరల్ సెక్రెటరీ పాపారావు,అనంత నాగరాజు, పద్మయ్య,సెక్రెటరీ శంకర్ రెడ్డి,సంతోష్ గుప్తా,మంజునాథ్,కృష్ణప్రియ,చక్రవర్తి,నర్సింగ్ రావు ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని విశేష పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, గణనాయకుడి ఆశీర్వాదాలను పొందారు. పూజ అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్, గడ్డం వీర, పి.గోపి తధితరులు పాల్గొన్నారు.



# లడ్డూ కైవసం చేసుకున్న కనుకమామిడి సురేందర్ గౌడ్ ,బాలింగ్ నీతేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ టీం త్రిశూల్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మామిడి రాజా గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం



నిర్వహించిన లడ్డు వేలంలో పాటలో రూ. 93,000 వేలకు టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ కనుకమామిడి సురేందర్ గౌడ్ కైవసం చేసుకున్నారు..అదేవిధంగా రెండవ లడ్డూ వేలం పాటలో బాలింగ్ శేఖర్ గౌడ్ కుమారుడు బాలింగ్ నీతేష్ గౌడ్ రూ. 41,000 వేలకు లడ్డు కైవసం చేసుకున్నాడు.

# గణేశుని మండపం వద్ద అన్నదానం కార్యక్రమం



**ధర్మసాగర్ ,సెప్టెంబర్ 3 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో గణేశుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినవారు
తోకల సంపత్ రెడ్డి రజిత విగ్రహ దాత
తోకల జైపాల్ రెడ్డి వాణి దంపతులు
శ్రీ స్ఫూర్తి యూత్
ఆధ్వర్యంలో
చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు వారిపై ఆ స్వామివారి కృప ఉండాలని అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉ



ండాలని

శ్రీ స్ఫూర్తి యూత్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చల్ల రాజరెడ్డి చల్ల శ్రీనివాస కుడికాల మల్లికార్జున్ గుర్రపు రమేష్ గుర్రపు సంతోష్ గుర్రపు సంపత్ చల్ల సబిత కుడికాల రమాదేవి వల్లపు రెడ్డి కేశవరెడ్డి కవిత పాల్గొన్నారు.

## వేలేర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్





**వేలేర్, సెప్టెంబర్ 4 (నమస్తే హైదరాబాద్ ):** వేలూరు మండల కేంద్రంలో అన్నప్రసాద కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా హాజరైన వేలేరు మండల మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు మండల కేంద్రంలోని అన్న ప్రసాద దాతలు ఇట్టబోయిన మయూరి-సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమానికి బాల గణేష్ యూత్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సద్దాం హుస్సేన్ హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ గణనాదుడి చల్లని ఆశీస్సులు వేలేరు ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అన్నప్రసాద కార్యక్రమన్ని మొదలు పెట్టడం జరిగింది.అనంతరం సద్దాం హుస్సేన్ వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగుల రణధీర్ రెడ్డి సంతోష్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జెట్టి అరవిండ్, వెన్నం సంతోష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గుండు రంజిత్, సలీం మాలిక్, గణేష్, కమిటీ సభ్యులు మరియు కాలానివాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(సెప్టెంబర్ 04)** నాగారం మండల వ్యాప్తంగా గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ నాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామాలలో ఉన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. వర్ధమాన కోట గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలకు రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే రోడ్డును నిర్మించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న గ్రామపంచాయతీకి ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజలు సమస్యలు చెబుదామనుకుంటే వినే నాథుడు లేడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల మూలంగా వీధుల్లో నీళ్లు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అంటు రోగాలు, విష జ్వరాల బారిన పడుతున్నారని అంటువ్యాధులు, విష జ్వరాల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య నిధులు విడుదల చేసి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడెం కుమార్, గుడుపురి వెంకటేశ్వర్లు, నాయకులు దేవరకొండ వెంకన్న, మల్లయ్య, పుల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పసునూరు ఆదర్శ పాఠశాలలో ఎల్ఐసి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మీద వ్యాసరచన పోటీలు



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 4)** నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో గురువారం 69వ భారతీయ బీమా సంస్థ వారోత్సవాల సందర్భంగా తిరుమలగిరి భారతీయ భీమా సంస్థ శాఖ వారి సౌజన్యంతో పర్యావరణ పరిరక్షణ అనే అంశం మీద విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 9 మరియు 10వ తరగతి విభాగంలో ప్రథమ ఆడెపు గగన శ్రీ, ద్వితీయ స్థానం జటంగి శ్రీనివాసు, తృతీయ స్థానం సుస్మిత సాధించారు. 6,7 మరియు 8వ తరగతి విభాగంలో ప్రథమ స్థానం జె తేజస్విని, ద్వితీయ స్థానం ఎం.ధనుశ్రీ, తృతీయ స్థానం కె.అక్షిత సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ బీమా సంస్థ తిరుమలగిరి శాఖ మేనేజర్ దేవరకొండ అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ భారతీయ బీమా సంస్థ బీమా చేసిన ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా ఇస్తుందని పేర్కొన్నారు అదేవిధంగా భారతీయ బీమా సంస్థ పదవ తరగతిలో 90% పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు భారతీయ బీమా సంస్థ వారి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ వారు విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేస్తారని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్ కి అప్లై చేసుకోవాలని కోరారు. తదుపరి వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారిని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు ఎల్ఐసి ఏజెంట్లు కడారి సోమయ్య,గిలకత్తుల సత్యనారాయణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి పి. కృష్ణ కాంత్



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 4)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 2025-26 సంవత్సరానికి గాను సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పీ కృష్ణ కాంత్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్సీ ఎస్టీ , మహిళా, చిన్న మరియు సన్నకారు (5ఎకరాల లోపు ఉన్న) రైతులకు 50% సబ్సిడీ,పెద్ద రైతులకు 40% సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నాగారం మండలానికి

చేతితో లేదా బ్యాటరీ తో మందు కొట్టే పంపులు =182 ( జనరల్=137, ఎస్సి=29, ఎస్టీ =16),పవర్ / తైవాన్ స్ప్రేయర్లు = 27 (జనరల్=20, ఎస్సి =5, ఎస్టీ =2) రొటొవెటర్లు =9 (జనరల్=6, ఎస్సి =2,ఎస్టీ =1),సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ =1,పవర్ వీడర్=1,బ్రష్ కట్టర్=2( జనరల్=1,ఎస్సి =1) పవర్ టిల్లర్ =2 (జనరల్=1,ఎస్సి =1),మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం =1,గడ్డి కట్టే యంత్రం=1 ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు (కల్టివేటర్, డిస్క్ హ్యారో, నాగలి, దమ్ము చక్రాలు మొదలైనవి) =12 (జనరల్=9, ఎస్సి =2,ఎస్టీ =1), పొలం గట్లు చెక్కే యంత్రం =2 (జనరల్=1 ఎస్సి =1)పైన తెలిపిన వ్యవసాయ పనిముట్లు నాగారం మండలానికి సబ్సిడీపై అందుబాటులో ఉన్నవని, కావలసిన రైతులు 15.09.2025 లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ట్రాక్టర్ కు సంబంధించిన పనిముట్లు అయితే ట్రాక్టర్ ఆర్సీ జిరాక్స్ (భార్య పేరు మీద గానీ లేదా భర్త పేరు మీద గానీ ట్రాక్టర్ ఉన్న పర్వాలేదు),పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు- 2 జతపరచి నాగారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు.

వ్యవసాయ పనిముట్ల కొరకు ముందుగా దరఖాస్తు చేసిన రైతులకు మాత్రమే మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలియజేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్ ):**ధర్మసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు " గంగారపు అమృత రావు గారి తండ్రి గంగారపు ఆదాము మృతి చెందగా విషయం తెలుసుకున్న జంగా రాఘవరెడ్డి గారు భౌతిక కాయం మీద కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రొండి రాజు, మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, సన్నీ, గ్రామ పెద్దలు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది



## సద్భవన్ టౌన్షిప్ లోఫ్లాట్లు కొనే వారికి చివరి అవకాశం



**పోచారం సెప్టెంబర్ 4 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని సద్భవన్ టౌన్షిప్లో మిగిలి ఉన్న సింగిల్ బెడ్ రూమ్, డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్లకు దరఖాస్తు కొరకు సింగిల్ బెడ్ రూమ్ కి లక్ష రూపాయలు, డబల్ బెడ్ రూమ్ కి రెండు లక్షల రూపాయలు డిడి మేనేజింగ్ డైరెక్టర్ టి జి ఆర్ ఎస్ ఎల్ సి పేరుమీద తీసుకురావాలని. మొదటగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. సిహెచ్ భాస్కర్ రెడ్డి, సీఈ నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అప్పలరాజు సంప్రదించగలరని అని అన్నారు.

## విలేకరి యోహాను పార్థివదేహానికి ఘన నివాళులర్పించిన గాదె శివ చౌదరి



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** కుత్బుల్లాపూర్ లో ఆదాబ్ హైదరాబాద్ మరియు జనశక్తి పత్రిక విలేకరి యోహాను మరణించిన వార్త తెలుసుకొని, యోహాను పార్థివదేహానికి ఘన నివాళులర్పించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి. యోహాను గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, అలాగే వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. అలాగే శివ జ్యోతి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు వారి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## తక్షణమే బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలి

### బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య



**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 4)** తక్షణమే బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన అంజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం నాగారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వాలు ఇప్పటివరకు బీసీలను ఓటు కోసం వాడుకుంటూ, బానిసలుగానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 34 శాతాన్ని 23 తగ్గించి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో హామీ ఇచ్చిన ప్రకారం బీసీ కుల గణన చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీలో 42 శాతం బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయని తెలిపారు. విద్య,ఉద్యోగ,రాజకీయ రిజర్వేషన్ల 42శాతం అమలకు చట్టసభలో రాజ్యాంగ సవరణ చేసి కేంద్రం పార్లమెంట్లో బీసీ బిల్లు వెంటనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని విద్యా ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని కోరారు.

## ఇంటర్ బోర్డు సంచలన నిర్ణయం..

అమరావతి, సెప్టెంబర్ 4: దృష్టిలోపం దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తుకు అడ్డు కాకూడదని, వారికి మిగిలిన విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ చూపారు. దృష్టి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపీసీ కోర్సులు చదవడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు కళాశాల విద్యాశాఖ జీ ఓ 278 జారీ చేసింది. తమకు సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించాలని దృష్టిలోపం గల విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు విన్నవించారు. దివ్యాంగుల మనోభావాలను తెలుసుకున్న లోకేష్ వారి విన్నపాన్ని పరిశీలించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ప్రాక్టికల్స్ పరీక్షలకు ఆ విద్యార్థులు హాజరు కావడం కష్టమని అధికారులు తెలిపారు. అందుకు ప్రత్యామ్నాయంగా వారికి లఘురూప ప్రశ్నలు ఇచ్చి ఎసెస్మెంట్ చేయాల్సిందిగా మంత్రి లోకేష్ సూచించారు. ఈ మేరకు విధివిధానాలతో జీఓ విడుదలైంది. తమ మనోభావాలను గౌరవించి సైన్స్ కోర్సుల్లో అవకాశం కల్పించిన లోకేష్ కు దృష్టిలోపం గల దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోకి ఐఐటిల్లో ప్రవేశానికి దివ్యాంగ విద్యార్థులకు సమస్య తలెత్తినపుడు మంత్రి లోకేష్ చొరవ చూపి ప్రత్యేక జీఓ విడుదల చేయించారు.

## అమృతరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**ధర్మసాగర్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్:)**ధర్మసాగర్ మండల కేంద్రంలో గంగారపు అమృతరావు గారి తండ్రి గంగారపు ఆదాం మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నారాయణగిరి మాజీ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి ధర్మపురం బి ఆర్ ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు బైరపాక బాలస్వామి బి ఆర్ ఎస్ ధర్మసాగర్ గ్రామ కన్వీనర్ బొడ్డు ప్రతాప్ అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ నేషనల్ కౌన్సిల్ మీటింగ్‌లో కాజీపేట్ ఇంజనీరింగ్ బ్రాంచ్




**హనుమకొండ సెప్టెంబర్ 4 నమస్తే హైదరాబాద్** %చీఖీ×=% 31వ నేషనల్ కౌన్సిల్ సమావేశంలో కాజీపేట్ ఇంజనీరింగ్ బ్రాంచ్/%ాజ=జూ% నుండి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన పలు కీలక సమస్యలను ప్రతినిధులు స్పష్టంగా ప్రస్తావించారు.ముఖ్యంగా ట్రాక్ మెషిన్ డిపార్ట్‌మెంట్‌లో 15 రోజుల రోస్టర్ అమలు, డి.ఈ.ఎన్ సెక్షనల్ వర్కింగ్, డ్రైవర్‌కమ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీ, ఓవర్‌టైమ్ అలవెన్స్, సేఫ్టీ షూస్ మరియు ఇతర రక్షణ సామగ్రి అందుబాటు, రిస్క్ అలవెన్స్, డ్రెస్సు అలవెన్స్ పెంపు, రెస్ట్ హౌస్‌లు మరియు సైడింగ్ సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను ప్రతిపాదించారు.అదనంగా, లెవల్-8 ఉద్యోగులకు నైట్ డ్యూటీ అలవెన్స్ మంజూరు చేయడం మరియు ప్రస్తుత రూ.43,600/- సీలింగ్‌ను తొలగించాలి అనే డిమాండ్లను కూడా బలంగా వినిపించారు. ఈ అన్ని అంశాలను %చీఖీ×=% జనరల్ సెక్రటరీకి సమర్పించి, రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో సీ.డబ్ల్యూ.సీ. మెంబర్ %�ERROR% కార్యదర్శి/ఇంజనీరింగ్ బ్రాంచ్ కోదాటి దిలీప్, అసిస్టెంట్ కార్యదర్శి కె.కృష్ణ, ఉత్తమ్, నరేందర్, బ్రహ్మాజీ, అఖిల్, డి.శ్రీనివాస్, నరసింహ, కోటి, శ్రీధర్, కుమార్ తదితర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కారం కానున్నాయనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## నిమజ్జనానికి వెళ్లే రోడ్డులో విద్యుత్ తీగల ను తొలగించాలి: స్పందించిన డి. ఈ. సుబ్బారావు

### ం మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్

**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ లోని గణేష్ నిమర్జనలకు వెళ్లే రోడ్డు క్రాసింగ్ గా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. వెంటనే స్పందించి విద్యుత్ శాఖ డీఈ. సుబ్బారావు,ఏ. డి ఈ దశరద్ నాయక్, ఏఈ నాగరాజు, కాంట్రాక్టర్ హరికంత్ రెడ్డి లు కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివి సుబ్బారావు మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి విద్యుత్ తీగల వల్ల ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్, మెరుపుల బాలరాజ్, ఎస్ సి. సెల్ అధ్యక్షులు మనోహర్ యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్, వినేష్ యాదవ్, తోపు సాయి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంచిన ఏ సి ఎల్ బి రాధిక గుప్తా







**ఘట్కేసర్ సెప్టెంబర్ 4 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంచిన రాధిక గుప్తా (అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, ఐ ఏ స్) ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పి రాజేష్. ఈ సందర్భంగా రాధిక గుప్త మాట్లాడుతూ సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ వద్దకు తెలియజేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, మేనేజర్ సతీష్, ఆర్ ఐ లు సాయిరాం, కావ్య, ఏఈ రాకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ ఆఫీస్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏదులాబాద్ చెరువును ఆకస్మిక తనిఖీ చేసిన రాధిక గుప్త





**ఘట్కేసర్ సెప్టెంబర్ 4 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎదులబాద్ గ్రామంలోని చెరువును ఆకస్మిక తనిఖీ నిర్వహించిన రాధిక గుప్త (అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, ఐఏఎస్).

రాధిక గుప్త ఎదులబాద్ చెరువులో వినాయకుల విగ్రహాల నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు.

ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ పి రాజేష్ మాట్లాడుతూ 100 మంది శానిటేషన్ సిబ్బంది, త్రాగునీరు, 3 క్రేన్లు, ఎమర్జెన్సీ ఆటో, 6 గజ ఈతగాళ్ళు ( షిఫ్ట్ 2), మూత్రశాలలు, 23 సీసీ కెమెరాలు, భారీగా పోలీసు బందోబస్తుతో, చెరువు నిమజ్జనం చోట భారికేడింగ్ మరియు గ్రీన్ మెష్ తో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నమని అన్నారు. నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశామని భక్తులకు అసౌకర్యం కలిగినచో మున్సిపల్ సిబ్బంది కి తెలుపగలరు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని, మేనేజర్ సతీష్, ఆర్ ఐ లు సాయిరాం, కావ్య, ఎస్ఐ శేఖర్, ఏఈ రాకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) హాజరై శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్ధంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్ మరియు సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు గారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆచార్య మీనా హరిహరన్ గారు మాట్లాడుతూ " ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి" అని అన్నారు. " అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు , బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, %+. ఎ%. రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరిలో కుక్కల కోతుల స్వైర విహారం పట్టించుకోని అధికారులు



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు తిరుమలగిరి మున్సిపాలిటీలో కోతులు కుక్కలు దోమలు పారిశుద్ధ్య సమస్య డ్రైనేజ్ సమస్య ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలతో అల్లాడుతున్న నా తిరుమలగిరి మున్సిపాలిటీ కుక్కలు కోతులు బెడదతో ఇబ్బంది పడుతున్న స్కూల్ కెళ్లే పిల్లలు వృద్ధులు బజారు వెంట ప్రజలు నడవలేని పరిస్థితి డ్రైనేజీ వెంట బ్లీచింగ్ పౌడర్ దోమల ఈగల నివారణ స్ప్రే చెయ్యక ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నరు మున్సిపల్ అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు ఏ ఒక్కరోజు తిరుమలగిరి మున్సిపాలిటీలో డ్రానేజి వెంట దోమల స్ప్రే చేయకుండా బీచ్ సింగ్ పౌడర్ చల్లకపోవడం వల్ల అనేక కీటకాలు ప్రజలపై వాడటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు మున్సిపల్ అధికారులకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే కోతులు కుక్కల ను నివారించాలి వాటితో పాటు వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలి. కానీ తిరుమలగిరి మున్సిపల్ అధికారులు ఆఫీసుకు మాత్రమే రావడం అటెండేషన్ వేసుకొని పోవటం కానీ ప్రజా సమస్యలు పట్టవు ఏ ఒక్కరోజు కూడా మున్సిపల్ అధికారి వీధుల వెంట తిరిగలేదు వీధి సమస్యలు తెలుసుకున్న దాఖలాలు లేవు తిరుమలగిరి మున్సిపల్ పరిస్థితి అంగట్లో అన్ని ఉన్నా అల్లుళ్ళు నోట్లో శని ఉన్న చందంగా ఉన్నది తిరుమలగిరి మున్సిపల్ అధికారులను అడిగే నాధుడే లేక వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు కానీ మీరు తక్షణమే స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే మున్సిపల్ ప్రజలను ఏకం చేసి ఆఫీసును ముట్టడిస్తామని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు అనేక దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకుపోయిన నిమ్మకు నీరెత్తినట్టైనా లేదు ఇప్పటికైనా తక్షణమే స్పందించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తాం అని అన్నారు.

## శ్రీ లలిత పరమేశ్వరి మాత ఆలయంలో కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పెద్ది గారి శ్రీకాంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** దేవాదాయ శాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ లోని శ్రీ లలితా పరమేశ్వరి మాత ఆలయం లో కార్యనిర్వహణాధికారిగా పెద్ది గారి శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది గారి శ్రీకాంత్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెల్లడించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాటు చేసేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యనిర్వాణాధికారిగా బాధ్యతలు చేపట్టిన పెద్ది గారి శ్రీకాంత్ ను ఆలయ కమిటీ ప్రతిదులు ఘనంగా సత్కరించి అభినందన తెలియజేశారు.



# తిరుమలగిరిలో ఘనంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం






**సూర్యాపేట జిల్లా ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం నాడు గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు భక్తులు వ్యాపారులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గత తొమ్మిది రోజులుగా వివిధ రూపాల ద్వారా పూజల అందుకున్న ఘననాదునికి ట్రా క్టర్ పై ప్రత్యేక అలంకరణతో అలంకరించి గణనాథుని ట్రాక్టర్ పై నేలగొలిపి పూలతో అలంకరించి భక్తులు కోలాటాలు నృత్యాలు డప్పు చప్పులతో ఊరేగింపుగా తిరుమలగిరి క్రాస్ రోడ్ నుండి పాతబస్తీ వరకు తీసుకువెళ్లి స్థానిక సద్దుల చెరువులో నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘాలతో పాటు భక్తులకు ఇబ్బంది కలగకుండా తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు అలాగే మున్సిపల్ కమిషనర్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు చెరువు వద్ద పాటు పిల్లలను ఎవరిని వెళ్ళనీయకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణతో పాటు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు

# నూతన మండల కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్**



**హనుమకొండ సెప్టెంబర్ 4 నమస్తే హైదరాబాద్** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఎల్కతుర్తి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలో గౌడ సంఘం భవనంలో సొసైటీ అధ్యక్షులు కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి వచ్చిన గీతా కార్మికులు, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పోటీ పడగా మండల అధ్యక్షుడిగా జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షులుగా పెరుమాండ్ల లచ్చయ్య గౌడ్, గౌరవ సలహాదారులుగా బత్తిని సమ్మయ్య గౌడ్, కుర్ర రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చిర్ర సుధాకర్ గౌడ్, మోడం సమ్మయ్య గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, మండ రాజకుమార్ గౌడ్, సహాయకార దర్శులుగా మండ సుమన్ గౌడ్, కుర్ర చంద్రప్రకాష్ గౌడ్, చిర్ర చక్రపాణి గౌడ్, గోడిశాల సుమన్ గౌడ్, కమిటీ మెంబర్లుగా శ్రీపతి బిక్షపతి గౌడ్, తండా రమేష్ గౌడ్, వల్లాల కుమార్ గౌడ్, కుర్ర ప్రకాష్ గౌడ్, కొండ సుధాకర్ గౌడ్, శ్రీపతి సుభాష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా దూలం ప్రభాకర్ గౌడ్, పంజాల ఛటారి గౌడ్ లను జిల్లా కమిటీకి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గీతా కార్మికుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. అనంతరం కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గీతా కార్మికుల సంక్షేమానికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు గట్టు శ్రీధర్ గౌడ్, గీతా కార్మికులు సీనియర్ నాయకులు గౌడ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్





ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతపూర్ ఇంద్రానగర్ లో టీం విఙ్ఞరాజ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ విఙ్ఞాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అన్నగారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలుగుల అంజయ్య పటేల్,తమ్మలి రవి, శైలేందర్, దర్శనల సుధాకర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సంకూరి కుమారస్వామి, కల్మకల లింగం, దయాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పడిగం నగేష్, రమేష్, నారాయణదాసు, సురేష్, మురళి, మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పై తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఊరట కలిగిస్తుంది




౦- ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్

**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ):** కేంద్ర ప్రభుత్వం జి. ఎస్. టి పై తీసుకున్న నిర్ణయం పట్ల ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం బిజెపి కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు.బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం జి.ఎస్. టి. విషయంలో పై తీసుకున్న నిర్ణయం చాల మంచిదని ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతు అవినీతి లేని పాలన , దేశ ఆర్ధిక వ్యవస్థను గాడి లో పెట్టడమే కాకుండా మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వారికి నిత్యావసరాల వస్తువుల పై భారం తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఊరట లభించిందన్నారు. ఉప్పల్ పట్టణ ప్రజల తరుపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి , డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , కోశాధికారి దువ్వాల రమేష్ , యువ మోర్చా నాయకులు ఆడెపు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్బంగా ఉప్పల్,డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాథుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

విఙ్ఞాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.

ఉప్పల్ డివిజన్ లో శేషసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,సెవెన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,న్యూ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,ఇందిరా నగర్,గాంధీ నగర్, ఓల్డ్ భరత్ నగర్ మహాంకాళి రాజు ఆధ్వర్యం లో,ఉప్పల్ మహంకాళి యూత్ అసోసియేషన్,మహంకాళి వంశీ,ఉదయ్ ఆధ్వర్యం లో,యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్న సూర్యనగర్ కాలనీ,బీరపగడ్డ సంతోష్ ఆధ్వర్యంలో,శివాజీ యూత్ అసోసియేషన్ ఓల్డ్ బారత్ నగర్ ఆధ్వర్యంలో,ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోవినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.-

# వి ఎస్ టి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్





**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్ లోని వి ఎస్ టి కాలనీలో డ్రైనేజీ సమస్యలపై కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు డ్రైనేజీలలోని మట్టి తీయడం లేదని కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు.

అలాగే రేణుక ఎల్లమ్మ గుడి ముందు వీధి, పక్క వీధిలలో తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. డ్రైనేజీల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని, సిమెంటు రోడ్లు కూడా ఇదివరకే మంజూరైనవి తిరిగి కొత్త బడ్జెట్ వేయడం జరిగిందని తొందర్లోనే రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్, కాలనీవాసులు జాన్ వెస్లీ, సుగుణాకర్ రావు, వాసు, రోహిత్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు కొమ్మాలపాటి సహాయం అందించడంలో తీరుమారనినేత



**నమస్తే హైదరాబాద్** గుంటూరు నగరంలో అమృత హాస్పటల్ నందు క్రోసూరు మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ సైదా చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ భారీ ఆర్థిక సహాయం అందజేశారు సైదా భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకున్నారు

# ఉప్పల్,హబ్సిగూడ ,రామంతాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధుని దర్శించుకొని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.



రామాంతపూర్ మెయిన్ రోడ్డు డి. మార్ట్ వద్ద లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం, టీవీ. కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ రామంతాపూర్,వినాయక యూత్ అసోసియేషన్ గోకులే నగర్ హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంక్లేవ్ పార్కు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**-పార్కుల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతాం : కార్పొరేటర్ బన్నాల**





**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన పార్కు అభివృద్ధి, సుందరీకరణ పనులను కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, కాలనీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు.
డివిజన్లోని అన్ని పార్కులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పార్కులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ను డివిజన్లోని సీనియర్ సిటిజన్ లు ప్రశంసిస్తూ మునుపెన్నడూ ఇంత పెద్ద ఎత్తున పార్కులను అభివృద్ధి ఎవరు చేయలేదని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కులలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సంకల్పం గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా పార్కులో నూతన గజ బోని , బెంచీలని, గార్డెన్ గ్రాస్ ని, కాంపౌండ్ వాల్ పెయింటింగ్ ని పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన పార్కులో మరికొన్ని బెంచీలను ఏర్పాటు చేయాల్సిందిగా గజబు చుట్టూ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా కాంపౌండ్ వాల్ కి వాల్ పెయింటింగ్ చేయాల్సిందిగా హార్టికల్చర్ అధికారులను ఆదేశించడం జరిగింది.
కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, కమిటీ సభ్యులు రమణ, కెనడి, షేక్ మస్తాన్ వలి, సిద్దేశ్వర్, శ్రీనివాస్ చారి, శశి కుమార్, భరత్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కేశవరెడ్డి, ప్రదీప్, ప్రవీణ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్ ,బింగి శ్రీనివాస్ ,మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావుకు ఘన సన్మానం

**౦ కడుదుల సోమయ్య పటేల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం**





**హైదరాబాద్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్):** నగరంలోని విద్యానగర్ కమ్యూనిటీ హాల్ లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధి కడుదుల సోమయ్య పటేల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు సర్దార్ కుటుంబం పురుషోత్తం రావు పటేల్ సన్మాన సభ జరిగింది. మకుటంలేని మహారాజు నిరంతర శ్రామికుడు అజాతశత్రువు, మున్నూరు కాపు కులాభివృద్ధి కొరకు తన కుటుంబాన్ని కూడా భాగస్వాములను చేసిన నిస్వార్ధ సేవకుడు, గొప్పరాజకీయవేత్త సామజికపరమైన నాయకుడు. అన్నితీర్ల అనుభవం గల సర్దార్ పుటం పుర్షోత్తం ను ఘనంగా కుల సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మానసభ లో కడుదుల సోమయ్య పటేల్ సమక్షంలో ఎం కె ఎస్ టి.సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్నూరు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరు తిరుపతి, సీనియర్ నాయకులు మరిశెట్టి నర్సింగరావ్ పటేల్, మహిళా విభాగం ఉపాధ్యాక్షులు ఇందూరి లత పటేల్, కోటేశ్వరరావు పటేల్, డి, భానుచందర్ పటేల్, (అడ్వాన్స్) అరుణ్ పటేల్, సత్యనారాయణ పటేల్ లతోపాటు పాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మండల స్థాయి అధికారులు**



**నమస్తే హైదరాబాద్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల స్థాయి అధికారులు తెలిపారు. గురువారం పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ 1 అనిల్ కుమార్, ఎంఈఓ 2 రవికుమార్ పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముందుగా విద్యార్థులకు వడ్డించే అన్నం, కూరలు, గుడ్లు పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులను ప్రతిరోజు భోజనం ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. 460మంది విద్యార్థలు హాజరయ్యారని, 360మంది విద్యార్థులకు భోజనం తయారు చేశామని, మిగిలిన 100 మంది విద్యార్థులు ఇంటి దగ్గర నుంచి క్యారేజీ తీసుకు వస్తున్నారని ప్రధానోపాధ్యాయులు శేషురెడ్డి తెలియజేశారు. అనంతరం తాహాసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, విద్యా కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భాష్యం ఆధ్వర్యంలో 75 తాళ్లూరులో గణపతికి ప్రత్యేక పూజలు



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో జరిగిన వినాయక స్వామి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మరియు తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్ ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య బ్రహ్మారెడ్డి, అన్నం శ్రీనివాసరెడ్డి, జంగాల ప్రసాదు, కమలేష్, స్థానిక తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సిడిపిఓగా బాధ్యతలను చేపట్టిన ఉషా



**నమస్తే హైదరాబాద్ :** ఐసిడిఎస్ సిడిపి ఓగా ఉషా బాధ్యతలను చేపట్టారు. ఉన్నత అధికారుల నుంచి ఈ మేరకు ఉత్తర్వులు వెల్లువడ్డాయి. ఎన్టీఆర్ జిల్లా చిలకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న గ్రేడ్ వన్ సూపర్వైజర్ గా ఉన్న ఆమెకు పదోన్నతి లభించింది. ఆమెతో పాటు సూపర్వైజర్లు కొందరికి పదొన్నతి లభించిందని సమాచారం. ఆమె సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు రుబీనా, సునీత, ప్రభావతి, నీల%శీ%బరి, లక్ష్మీదేవమ్మా, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గి తాహాశీల్దార్ కరణ్ కుమార్ కు ఘన సత్కారం



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,దుర్గికి నూతనంగా తాహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన జి.కరణ్ కుమార్ కు దళిత బహుజన సంక్షేమ సేవ సంఘ నాయకులు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ వ్యవస్థాపకులు కుక్కముడీ ప్రసాద్ మాట్లాడుతూ దుర్గి నూతన తాహాశీల్దారుగా కరుణ్ కుమార్ రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని రెవెన్యూ సమస్యలపై ఆయనకు పూర్తి అవగాహన కలిగి ఉందని అలాగే దుర్గి మండలంలో ఉన్న భూ సమస్యలు,ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయాలని దుర్గి మండలంలోని ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కుక్కమూడి ప్రసాద్ తాహాశీల్దార్ నీ కోరారు. అలాగే దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జ్ మాట్లాడుతూ ప్రతి నెల చివరి రోజున దుర్గి మండలంలోని గ్రామంలోని దళితవాడలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని పౌర హక్కులపై 1989 ఎస్సీ,ఎస్టీ అత్యాచారాలపై నియోజకవర్గ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను జీవో నెంబర్ 128 ని సక్రమంగా అమలు చేయాలని కోరారు. అలాగే దళిత నాయకులందరూ మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరును నామకరణం చేయాలని తాహాశీల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుక్కముడి ప్రసాద్,పేరుపోగు జార్జి, వట్టపు మరియదాసు, కడియం అన్నారావు,నాగెండ్ల కాటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఇంద్రనగర్ ఫేజ్-2, మంగాపురం కాలనీలలో 24 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
ఌ పాల్గొన్నస్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.





**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( నమస్తే హైదరాబాద్ ):**
మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ ఫేజ్-2, మంగాపురం కాలనీలలో 24 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ ప్రెసిడెంట్ వంజరి ప్రవీణ్ కరిపే, వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, కృష్ణమూర్తి, కనకయ్య, అలీముద్దీన్, సలీముద్దిన్, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, బాలయ్య గౌడ్, చారి, రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి కాలనీవాసులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం కోసం దేవాలయాల్లో పారాయణం చేసినవారికి సత్కారం





**కాజిపేట్ సెప్టెంబర్ నాలుగు నమస్తే హైదరాబాద్** కాజీపేట రైమత్ నగర్ కాకతీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనునిత్యం దేవాలయాల్లో పారాయణం చేసే దేవుడి సేవకులను ఘనంగా సన్మానించడం జరి గింది, ఈ సందర్భంగా పెసరు తిలక్ కుమార్ మాట్లాడుతూ ఇలా నిత్యం సనాతన ధర్మం కోసం పాటుపడే వారిని శాలువా మరి వస్త్రాలతో సత్కరించడం మాకు ఎంతో గర్వంగా ఉందని, ఇలాగే వారు బావి భావితరాలకు కూడా స్ఫూర్తిదాయకమై ఇప్పుడు వచ్చే యువత కూడా పారాయణం, నిత్యదేవారాధన సేవ నేర్పించాలని కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో పెసరు కళావతి, సుజాత, స్రవంతి, సంధ్య, ఇండ్ల కిరణ్ కుమార్, పవన్ కుమార్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు

# గణపతి నవరాత్రి ఉత్సవాల లో పాల్గొన్న తౌట్ రెడ్డి శశి శైలజ దంపతులు





**కాజిపేట్ సెప్టెంబర్ 4 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం మడికొండ లో శివాలయం వీధిలో గణపతి నవరాత్రులను పురస్కరించుకుని విఘ్నేశ్వర యూత్ నాలుగవ గణపతి నవరాత్రులు సందర్భంగా తౌట్ రెడ్డి శశి శైలజ దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం మరియు మహా అన్న ప్రసాదం కార్యక్రమం చేయడం జరిగినది 21 తీరు ప్రసాదాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు తొట్ల రాజు యాదవ్ దండిగం వెంకటస్వామి బొమ్మి చెట్టు శ్రీనివాస్ రజనీకర్ రెడ్డి సుధాకర్ సార్ దండిగం సతీష్ కుమార్ యాదవ్ నల్ల నరేష్ కన్నె రంజిత్ రమేష్ రవి నవీను కనకరాజు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మహిళలు కాలనీ పెద్దలు పిల్లలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ఆయురారోగ్యాలతోటి ఉండాలని భగవంతుని తౌట్ రెడ్డి శశి శైలజ రెడ్డి కోరుకున్నారు

# శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ లో కూచిపూడి నృత్య ప్రదర్శన

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి గారు**





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** :వినాయక చవితిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ సాయి ఎంక్లవే కాలనీ నందు గణనాథుని ఏడవ రోజు పూజ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని గణపతి స్వామి ని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్యప్రదర్శన విక్షించారు, తదనంతరం అందరికి మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి కాలనీ వాసుల తో కలిసి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లొ కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు తదితరులు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

# అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి





**కాజిపేట్ సెప్టెంబరు 4 నమస్తే హైదరాబాద్** హనంకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం %+ఔవీజ% 63వ డివిజన్లోని విష్ణుపురి వెస్లీ హై స్కూల్ వారు మహాగణపతి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి మహా అన్నదాన కార్యక్రమానికి ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఒక పాఠశాల భవనంలో గణనాథుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు మూర్తి దంపతులకు కార్పొరేటర్ అభినందించారు ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు వెస్లీ స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి గారు 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ కృష్ణ దంపతులు టీచర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# ఏపీ లో అభివృద్ధి శరవేగం- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్)** ,రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్, ప్రధాని నరేంద్ర మోడీ లాంటి నాయకుల కృషి వల్ల ఆంధ్రప్రదేశ్ మరలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామంలోని ప్రతిష్ఠిత గణనాథుడిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం రాత్రి దర్శించుకున్నారు. వినాయక ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉలవపాళ్ల గ్రామ అభివృద్ధికి ఇప్పటికే 25 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రామన్న చెరువు సమస్యలను పరిష్కరించేందుకు 63 కోట్ల రూపాయల ఎస్టిమేట్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. త్వరలోనే ఎంఎస్ఎంఈ పార్క్ కోసం 24 ఎకరాల భూమిని తీసుకొని, గ్రామ ప్రజలకు తగిన పరిహారం చెల్లించి పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గానికి రామాయపట్నం పోర్టు, దామవరం ఎయిర్‌పోర్టు, జువ్వలదిన్నె హార్బర్, బిపిసిఎల్ ఇండస్ట్రీ, ఇండో సోలార్ ప్రాజెక్ట్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలకు దారితీస్తాయని చెప్పారు. మిత్రుడు బత్తల వెంకట తేజ ఆధ్వర్యంలో గ్రామ యువత, కమిటీలు కలసి ఎంతో అద్భుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారని ప్రశంసించారు. గ్రామ యువకులు తమ కష్టాన్ని, సమయాన్ని వెచ్చించి ప్రజలందరికీ ఆనందం పంచే కార్యక్రమాలు అందించారని, ఇది పల్లెల్లో సాంస్కృతిక వాతావరణానికి ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు. ఉలవపాళ్ల గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, ఇక్కడ వినాయకుని విగ్రహాన్ని బయట నుంచి రప్పించాల్సిన అవసరం లేకుండా స్వయంగా గ్రామంలోనే ప్రతిష్ఠితమైన గణనాధుడు ఎప్పటికీ ఊరిని కాపాడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అందుకే ఈ గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉంటుందని, ఇక్కడి పిల్లలు ఉన్నత విద్యను పొంది ఉద్యోగాల్లో, ముఖ్యంగా సాఫ్ట్వేర్ రంగంలో ముందంజలో ఉన్నారని అన్నారు. గణనాధుడి రూపకల్పనలోని ప్రత్యేకతను ఎమ్మెల్యే వివరిస్తూ, మనిషికి లభించిన మానవ జన్మ గొప్పదని, ఆ జన్మలో సనాతన ధర్మాన్ని ఆచరించడం ద్వారా సమాజంలో సత్సంగతులు పెంపొందుతాయని చెప్పారు.



వినాయకుని రూపంలో ఉన్న లక్షణాలను మనం అలవరచుకోవడం వల్ల జీవితం సాఫల్యవంతం అవుతుందని, ప్రతి సంవత్సరం వినాయక చవితి మనకు ఆ బోధనే చేస్తుందని అన్నారు.

# సినిమా



## ఎమోషనల్ అయిన ఉదయభాను

సినిమా హీరోయిన్స్ మాత్రమే కాదు యాంకర్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నారు. ప్రస్తుతం బుల్లితెరమీద రాణిస్తున్న స్టార్ యాంకర్ ఎవరు అంటే టక్కున చెప్పే పేరు సుమ కనకాల. అలాగే అనసూయ, రష్మీ ఇలా ఇంకొంతమంది కూడా ఉన్నారు. అయితే బుల్లితెర అతిలోక సుందరి పేరుతెచ్చుకున్న యాంకర్ గుర్తుందా.? ఆమె ఎవరో కాదు.. ఉదయభాను. ఈ అందాల యాంకర్‌ను అంత ఈజీగా మర్చిపోలేరు. ఒకప్పుడు తన మాటలతో.. అందంతో, చలాకీ తనంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ ఛానల్‌లో టెలికాస్ట్ అయిన హృదయాంజలి అనే కార్యక్రమంతో ప్రేక్షకులను పలకరించింది ఉదయభాను. యాంకర్‌గా చేసిన మొదటి కార్యక్రమంతోనే గలగలా మాట్లాడుతూ ప్రేక్షకుల ఆదరణ పొందింది ఉదయభాను.ఇక యాంకర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె ఆతర్వాత చాలా కార్యక్రమాలకు యాంకర్ గా చేసి పాపులర్ అయ్యింది. వన్స్ మోర్ ప్లీజ్, సాహసం చేయరా డింబకా , డ్యాన్స్ బేబీ డ్యాన్స్, రేలారే రే రేలా, ఢీ రియాలిటీ డ్యాన్స్ షో, జాణవులే నెరజాణవులే, పిల్లలు పిడుగులు ఇలా చాలా పాపులర్ షోల్లో యాంకర్ కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక యాంకర్ గానే కాదు సినిమాల్లోనూ నటించింది ఉదయభాను. 10 వతరగతి చదువుతుండగా మొదటి సినిమా ఎర్ర సైన్యంలో చేసింది ఉదయభాను.తెలుగుతో పాటు తమిళ, కన్నడ సినిమాలో నటించింది ఉదయభాను. అలాగే స్పెషల్ సాంగ్స్ కూడా చేసి మెప్పించింది ఈ చిన్నది. ఇక పెళ్లి తర్వాత ఉదయభాను బుల్లితెర పై కనిపించలేదు. ఇక ఇప్పుడు తిరిగి సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు ఉదయభాను. ఇటీవలే త్రిబాణధారి బార్బరిక్ అనే సినిమాలో నటించింది ఉదయభాను. సినిమాలతో పాటు అడపాదడపా యాంకరింగ్ కూడా చేస్తుంది ఉదయభాను. మొన్నామధ్య ఓ ఈవెంట్ లో యాంకరింగ్ లో సిండికేట్ ఏర్పడింది అని షాకింగ్ కామెంట్స్ చేసింది ఉదయభాను. అయితే సుమను ఉద్దేశించి ఆమె కామెంట్స్ చేసిందకొంతమంది అభిప్రాయపడుతున్నారు. దాంతో రీసెంట్ గా సుమ భర్త రాజీవ్ కనకాల సెటైర్ వేశారు. తిరిగి దీని పై ఉదయభాను కౌంటర్ ఇచ్చింది. 12 ఏళ్ల వయసు నుంచి యాంకరింగ్ చేయడం మొదలుపెట్టాను.. చాలామంది హీరోలతో కలిసి పనిచేశాను. యాంకరింగ్ లో సిండికేట్ అనేది నాకు జరిగింది. ఇప్పుడు ఇండస్ట్రీలో చాలా మంది యాంకర్లు ఉన్నారు. నేను కూడా ఉన్నాను కదా.. చిన్న ఏజ్ నుంచి స్ట్రగుల్ అవుతూ ఈ స్థాయికి వచ్చాను. గవర్నమెంట్ స్కూల్‌లో చదువుకుని ఈ స్థాయికి వచ్చా.. చిన్నప్పటి నుంచి యాంకరింగ్ చేస్తున్నా.. ఇప్పటికీ జడ్జ్ చేస్తే ఎలా? చాలామంది నాకు అవకాశాలు రాకుండా కుట్ర చేశారు.. ఈవెంట్స్ కు వచ్చి తిరిగివెళ్ళిన సందర్భాలు ఉన్నాయి. “నదిని ఎవ్వరూ బంధించలేరు.. సూర్యుడ్ని ఆపలేరు. మధ్యలో గ్రహణం పట్టినా.. సూర్యుడు వెలుగులోకి రావాల్సిందే. నేను కూడా అలానే ఉదయిస్తా అని ఉదయభాను అన్నారు.





## పచ్చి ఉల్లిపాయలు తింటున్నారా?.. ఆ మందులు మీపై పనిచేయవు!

ఉల్లిపాయలు వంటగదిలో ముఖ్యమైనవి. పచ్చి ఉల్లిపాయలను సలాడ్లలో, వంటకాలలో ఎక్కువగా వాడతారు. వీటిలో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి. కానీ, పచ్చి ఉల్లిపాయలను ఎక్కువగా తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.జీర్ణ సమస్యలు: సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి పచ్చి ఉల్లిపాయలు కష్టం. వాటిలో ఉండే ఫ్రక్టాన్స్ అనే కార్బోహైడ్రేట్ జీర్ణం కావడానికి కష్టమవుతుంది. దీనివల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపు నొప్పి లాంటివి వస్తాయి.

దుర్వాసన: పచ్చి ఉల్లిపాయలు వాసన ఎక్కువగా ఉంటాయి. దీనికి సల్ఫర్ పదార్థాలు కారణం. ఇవి రక్తం ద్వారా ఊపిరితిత్తులలోకి ప్రవేశించి దుర్వాసనకు కారణమవుతాయి. బ్రష్ చేసినా ఈ వాసన పోదు.అలర్జీలు: కొంతమందికి ఉల్లిపాయల వల్ల అలర్జీ వస్తుంది. చర్మంపై దద్దుర్లు, పెదవులు లేదా నాలుక వాపు, కళ్లలో నీరు లాంటివి వస్తాయి. తీవ్రమైన సందర్భాలలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వస్తాయి.

గుండెల్లో మంట: యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట ఉన్నవారికి పచ్చి ఉల్లిపాయలు ఇబ్బంది కలిగిస్తాయి. అవి అన్నవాహిక కండరాలను సడలిస్తాయి. దీనివల్ల కడుపులో ఉన్న యాసిడ్ అన్నవాహికలోకి తిరిగి ప్రవేశిస్తుంది.

మైగ్రేన్: కొంతమందిలో పచ్చి ఉల్లిపాయలు మైగ్రేన్ రావడానికి కారణం అవుతాయి. ఉల్లిపాయలలో ఉండే టైరమైన్ అనే పదార్థం తలనొప్పిని పెంచుతుంది. మీకు మైగ్రేన్ సమస్య ఉంటే, పచ్చి ఉల్లిపాయల వాడకం తగ్గించండి.

దంతాల సమస్యలు: ఉల్లిపాయలలో యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నప్పటికీ, వాటి రసం దంతాలు, చిగుళ్లకు హాని చేస్తుంది. ఉల్లిపాయ ముక్కలు దంతాల మధ్యలో చిక్కుకుపోతే ప్లేక్ పెరిగే అవకాశం ఉంది.

మందుల ప్రభావం తగ్గుతుంది: పచ్చి ఉల్లిపాయలలో రక్తాన్ని పలచబరిచే గుణాలు ఉంటాయి. రక్తస్రావాన్ని నివారించడానికి మందులు వాడేవారు ఎక్కువగా ఉల్లిపాయలు తింటే సమస్యలు వస్తాయి. అలాగే, డయాబెటిస్ ఉన్నవారు కూడా జాగ్రత్తగా ఉండాలి.

గమనిక: పచ్చి ఉల్లిపాయలు పోషకమైనవి. కానీ, కొన్ని సందర్భాలలో దుష్ప్రభావాలు కలిగిస్తాయి. ఏవైనా సమస్యలు ఉంటే వైద్యుడిని సంప్రదించండి. ఇది కేవలం ఇంటర్నెట్ లో లభ్యమైన సమాచారం మాత్రమే.



## నానబెట్టినవా.. ఎండినవా.. ? ఖర్జూరాలు ఎలా తీసుకుంటే మంచిది..

ఖర్జూరాలు గొప్ప పోషక విలువలు కలిగిన అద్భుత పండు. ఎడారి దేశాలతోపాటు అనేక ప్రదేశాలలో ఖర్జూరాలకు విశిష్ట ఆదరణ ఉంది. సహజ తీపి కలిగిన ఈ పండు ప్రకృతి అందించిన ప్రసాదం అనే చెప్పాలి. ఉదయం పూట ఖర్జూరం తినడం శరీరానికి చాలా మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు. కానీ ఎండిన ఖర్జూరాలు మంచివా లేదా నీటిలో నానబెట్టిన ఖర్జూరాలు శరీరానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయా? అనే సందేహం ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఏది మంచిదో ఇక్కడ తెలుసుకుందాం..ఎండిన ఖర్జూరాల ప్రయోజనాలు

ఎండిన ఖర్జూరాలలో సహజ చక్కెర, అలాగే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల త్వరగా శక్తి లభిస్తుంది. అందువల్ల అలసట నుంచి వేగంగా ఉపశమనం పొందడానికి ఉపయోగపడుతుంది. శరీరం బలహీనంగా ఉన్నప్పుడు దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో ఎండిన ఖర్జూరాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. ఎండిన ఖర్జూరంలో ఇనుము, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. రక్తహీనతను నివారిస్తుంది. అయితే ఎండిన ఖర్జూరాలు గట్టిగా ఉంటాయి. తినడానికి కష్టంగా ఉంటాయి. ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ లేదా మలబద్ధకం ప్రమాదం పెరుగుతుంది.

నానబెట్టిన ఖర్జూరాల ప్రయోజనాలు

ఎండిన ఖర్జూరాలను నీటిలో లేదా పాలలో కొన్ని గంటలు నానబెట్టినట్లయితే సులభంగా జీర్ణమవుతాయి.

నానబెట్టిన ఖర్జూరాలు కొంతవరకు సాధారణ స్థాయిలో సహజ చక్కెరను కలిగి ఉంటాయి. ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు సాపేక్షంగా సురక్షితమైనవి.

నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఖర్జూర పండ్లను తినడం వల్ల శరీరం పోషకాలను వేగంగా గ్రహించడంలో సహాయపడుతుంది.

గుండెల్లో మంట, గ్యాస్, జీర్ణ సమస్యలు ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు మరింత అనుకూలంగా ఉంటాయి.

ఇంతకీ ఏది మంచిది?

తక్షణ శక్తికి, శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవాలనుకునే వారికి ఎండిన ఖర్జూరాలు తినడం మంచిది. అవి సులభంగా జీర్ణం కావాలంటే నానబెట్టిన ఖర్జూరాలను ఎంచుకోవచ్చు. ఎండిన, నానబెట్టిన ఖర్జూరాలు రెండూ వేర్వేరు ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నిర్దిష్టంగా శరీరానికి ఏది మంచిది అనేది చాలావరకు వయస్సు, శారీరక స్థితి, అవసరాలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, శీతాకాలంలో జీర్ణ సమస్యల కోసం ఎండిన, నానబెట్టిన రెండు రకాల ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడం మంచిది. అప్పుడే ఖర్జూరాల నిజమైన శక్తి లభిస్తుందని నిపుణులు అంటున్నారు.

## అతనో పెద్ద దొంగ.. భారత జట్టును నాశనం చేశాడు..

టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఎలాంటి వివాదాలకైనా దూరంగా ఉంటుంటాడు. కానీ, అతని గురించి కొన్ని విషయాలు మాత్రం వినిపిస్తూనే ఉన్నాయి. దీంతో ధోని పేరు గత కొంత కాలంగా చర్చనీయాంశంగా మారింది. అతను కొంతకాలంగా వార్తల్లో ఉండటానికి కారణం మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ వైరల్ వీడియో. దీనిలో అతను హుక్కా చేయనందున తనను జట్టు నుంచి తొలగించాడని ఆరోపించాడు. ఇర్ఫాన్ ప్రకటన ధోనిని లక్ష్యంగా చేసుకుంటున్నట్లు భావిస్తున్నారు. ఈ ప్రకటన నుంచి వివాదం చెలరేగింది. ఇప్పుడు ఈ వివాదం మధ్యలో, మరొక అనుభవజ్ఞుడు ధోనిపై తీవ్రంగా దాడి చేసి, అతను టీం ఇండియాను నాశనం చేశాడని ఆరోపించాడు. ఈ ఆరోపణలు యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ చేశారు.ఇర్ఫాన్ వీడియో గురించి యోగరాజ్ ఏం చెప్పాడంటే?

భారత మాజీ జట్టు స్టార్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి, మాజీ భారత ఫాస్ట్ బౌలర్ యోగరాజ్ సింగ్ తరచుగా ధోని గురించి చెడుగా మాట్లాడుతుంటారు. గత కొన్ని సంవత్సరాలుగా, అతను ధోనిని లక్ష్యంగా చేసుకుని యువరాజ్ సింగ్ కెరీర్‌ను నాశనం చేశాడని నిందిస్తున్నాడు. ఇప్పుడు అతను మాజీ భారత కెప్టెన్‌పై వివాదాస్పద ప్రకటన కారణంగా మరోసారి ముఖ్యాంశాలలోకి వచ్చాడు. 2011 ప్రపంచ కప్‌లో




టీమ్ ఇండియా విజయం తర్వాత కూడా ధోని టీమ్ ఇండియాను నాశనం చేశాడని ఆయన ఆరోపించారు.ధోని గురించి ఇర్ఫాన్ పఠాన్ వీడియో వైరల్ అయిన తర్వాత, యోగరాజ్ ఒక ఇంటర్వ్యూలో ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. మాజీ కెప్టెన్‌పై అనేక ఆరోపణలు చేశాడు. ఇన్‌సైడ్ స్పోర్ట్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, యోగరాజ్ మాట్లాడుతూ, “నేను మఫత్‌లాల్‌లో 11 సంవత్సరాలు ఆడాను. కానీ, ఎవరికీ హుక్కా తయారు చేయమని చెప్పలేదు” అంటూ తెలిపాడు. “గౌతమ్ గంభీర్, వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్ వంటి ఆటగాళ్ళను పాలలో ఉన్న ఈగను తీసిపారేసినట్లుగా దూరం పెట్టారని” అని తెలిపాడు.ధోనీ జట్టును నాశనం చేశాడు %-% యోగరాజ్ దీనికి ధోనీ సమాధానం చెప్పడం ఇష్టం లేదని యోగ్‌రాజ్ ఆరోపించారు. “ఎందుకు ఇలా చేశాడో అతన్ని (ధోనీ) అడగండి. కానీ, అతనికి సమాధానం చెప్పడం ఇష్టం లేదు. సమాధానం చెప్పని వ్యక్తిని దొంగ అనాల్సిందే. నేను కపిల్ దేవ్ గురించి మాట్లాడుతాను, బిషన్ సింగ్ బేడి గురించి మాట్లాడుతాను. ధోనీ గురించి మాట్లాడుతాను. అతను ప్రజలతో చాలా దారుణంగా ప్రవర్తించాడు. 2011 తర్వాత, మన కెప్టెన్ క్రికెటర్లను, జట్టును నాశనం చేశాడు” అని ఆయన అన్నారు.



## మూడు ఫార్మాట్లలో ఈ ఐదుగురే తోపు క్రికెటర్లు.. లిస్ట్‌లో ఇద్దరు మనోళ్లే

క్రికెట్ దాదాపు 100 సంవత్సరాల క్రితం నుంచి మొదలైంది. ఈ ఆటలో చాలా మంది గొప్ప ఆటగాళ్ళు తమ సత్తా చాటారు. మరికొంతమంది సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అలాగే, ఎన్నో చారిత్రక రికార్డులు సృష్టించిన ఆటగాళ్ళు ఉన్నారు. ఈ క్రమంలో బద్దలు కొట్టలేని ఎన్నో రికార్డులు కూడా క్రికెట్ హిస్టరీలో ఉన్నాయి. అయితే, క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లలో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానంలో నిలిచి ఆటగాళు ఐదుగురు ఉన్నారు. వారు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..1. రికీ పాంటింగ్: సర్ డాన్ బ్రాడ్‌మాన్ తర్వాత, ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలో రికీ పాంటింగ్ లాంటి బ్యాట్స్‌మన్స్ అరుదుగా ఉంటారు. ఈ విషయంలో పాంటింగ్ నంబర్ 1. క్రికెట్ చరిత్రలో అన్ని ఫార్మాట్లలో నంబర్ 1 ర్యాంకింగ్ సాధించిన మొదటి బ్యాట్స్‌మన్ అతనే. 2005 సంవత్సరంలో క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో ఈ ఘనత సాధించడం ద్వారా పాంటింగ్ అందరినీ ఆశ్చర్యపరిచాడు. పాంటింగ్ ఉత్తమ బౌలర్లకు తలనొప్పిగా ఉండేవాడు. వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో అత్యధిక పరుగులు చేసిన టాప్ 5 బ్యాట్స్‌మెన్‌లలో అతను ఒకడిగా నిలిచాడు. 2. మాథ్యూ హేడెన్: ఈ జాబితాలో రెండవ స్థానంలో మరో కంగారూ ఆటగాడు మాథ్యూ హేడెన్ ఉన్నాడు. తన తుఫాన్ బ్యాటింగ్‌కు పేరుగాంచిన మాథ్యూ హేడెన్ టెస్ట్‌లలో 30 సెంచరీలు, వన్డేలలో 10 సెంచరీలు, టీ20 క్రికెట్‌లోని కేవలం 9 ఇన్నింగ్స్‌లలో 51.78 సగటుతో 308 పరుగులు సాధించాడు. మూడు ఫార్మాట్‌లలోనూ త్వరగా నంబర్ 1 స్థానానికి చేరుకున్నాడు. ఇది మాత్రమే కాదు, 2007లో జరిగిన వన్డే ప్రపంచ కప్, టీ20 ప్రపంచ కప్‌లో హేడెన్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతను %వాణ×%లలో 659 పరుగులు, టీ20 క్రికెట్‌లో 265 పరుగులు చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..